క్లుప్తంగా

మధ్యాహ్న భోజనం పునఃప్రారంభం



రాజంపేట : రాజంపేట మండలం బస్వన్నపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో కాలంగా మధ్యాహ్న భోజనం నిలిచిపోయింది. ఏజెన్సీ నిర్వాహకుల ఇబ్బందులతో కొంత కాలంగా నిలిచిపోవడంతో స్థానిక ప్రజాప్రతినిధులు సహకారంతో తిరిగి శనివారం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభినట్లు ఎంఈవో రామస్వామి తెలిపారు.

'మనిషికి మానసిక ఆరోగ్యం ముఖ్యం'



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మానసిక ఆరోగ్యం ముఖ్యమైందని ఐఎస్ఆర్డీ స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త రాజేందర్ రావు అన్నారు. శనివారం మండలంలోని కుప్రియాల్‌లోని మహాత్మా జ్యోతిభాపూలే బాలికల పాఠశాలలో బాలల హక్కులు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమాల వల్ల ఎదురవుతున్న సమస్యలపై అవగాహన కల్పించారు. అనంతరం చీఫ్ లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధి రమేశ్ మాట్లాడుతూ మహిళల రక్షణ చట్టాలు, గృహహింస నిరోధక చట్టాలను పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. జిల్లా కోర్టులో న్యాయ సహాయం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సాయి కృష్ణ, సాయి ప్రణీత్, ప్రిన్సిపాల్ రాగిణి, విఠల్ రావు, సంతోష్,అధ్యాపకులు పాల్గొన్నారు.

చీనూర్ పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని చీనూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలోని 7వ తరగతికి చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. స్వయంపాలన దినోత్సవంలో భాగంగా పాఠశాల హెచ్ఎంగా శ్రీజ, పీఈటీగా హరీష్, ఉపాధ్యాయులుగా మనోహర్, విష్ణు, సాయిప్రసాద్, లక్ష్మణ్, అనిల్, రామ్ చరణ్, నందిని, వైష్ణవి, స్నేహిత, దీపిక వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీలత, కిష్టయ్య, నసీమా పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో ఆందోళన



బాన్సువాడ : బీర్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరా కాలనీ వాసులు శనివారం జీపీ ఎదుట ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. కొన్ని నెలలుగా బీర్కూర్ ఇందిర కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నా పట్టించుకోవడం లేదని, పంచాయతీ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు అంటున్నారు.


జుక్కల్ ఎమ్మెల్యేకు సన్మానం



కామారెడ్డి టౌన్ : ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావును యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ శనివారం జుక్కల్‌లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడి ఆధ్వర్యంలో..

భిక్కనూరు : జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావును కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మద్ది చంద్ర కాంత్‌రెడ్డి శనివారం సన్మానించారు. హైదరాబాద్‌లో రాజీవ్‌గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్‌రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



గ్యారంటీగా పథకాల అమలు





పెద్దఎడ్గిలో ఉచిత కరెంట్ బిల్లు రసీదులను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు, రామారెడ్డిలో..



నాగిరెడ్డిపేటలో..

- పలు గ్రామాల్లో జీరోబిల్లుల అందజేత
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

నిజాంసాగర్(జుక్కల్) : ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వెళ్తోందని జుక్కల్ కాంగ్రెస్ పార్టీ యూత్‌నాయకులు అస్పత్‌వార్ వినోద్ అన్నారు. శనివారం జుక్కల్ మండలం పెద్దఏడ్గి గ్రామంలో ఉచిత కరెంట్ బిల్లుల రశీదులపై ఇంటింటికీ తిరుగుతూ లబ్ధిదారులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాల్లో ఇప్పటికే రెండింటిని అమలు చేశారన్నారు. ప్రస్తుతం మరో రెండు 200 యూనిట్ల లోపు విద్యుత్, రూ. 500 గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అస్పత్‌వార్ అనిల్, రవీందర్, ఫయంఖాన్, గంగాధర్, గంగాగౌడ్, నారాయణ తదితరులు ఉన్నారు.

గృహజ్యోతి జీరో బిల్ అందజేత

రామారెడ్డి : తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు తాలుకూ కరెంట్ బిల్లును రామారెడ్డిలోని లబ్ధిదారులకు శనివారం జెడ్పీటీసీ మోహన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు పథకాలను కచ్చితంగా వందరోజుల్లో అమలు చేసి తీరుతామన్నారు. అంతకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు చిత్ర పాఠానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డీఈ సాల్య నాయక్, ఏడీ నరేష్, ఏవో గురుమూర్తి, సింగిల్ విండో వైస్ చైర్మన్ పశుపతి ,రామారెడ్డి సబ్ ఇంజనీర్ దివ్య తేజ, కాంగ్రెస్ నాయకులు కుమ్మరి శంకర్ బండి ప్రవీణ్, కిషన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం పేదలపాలిట వరంలాంటిదని నాగిరెడ్డిపేట ఎంపీపీ రాజ్‌దాస్ అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపేటలో శనివారం ట్రాన్స్‌కో అధికారులతో కలిసి ఆయన గృహజ్యోతి జీరోబిల్లును లబ్ధిదారులకు అందజేశారు. మండల కో-ఆప్షన్‌సభ్యుడు షాహెద్‌పాష, ట్రాన్స్‌కో ఈఈ గణేష్, డీఈఈ సుదర్శన్‌రెడ్డి, ఏఈ మనోరంజన్, కాంగ్రెస్ నాయకులు ఇమామ్, లక్ష్మణ్, గులాంచ నర్సింహారెడ్డి, సాయిలు, సాయాగౌడ్ పాల్గొన్నారు.

జీరో బిల్లు రాకపోవడంతో ఆందోళన

- మండల పరిషత్ కార్యాలయానికి పరుగులు

రామారెడ్డి : గృహజ్యోతి పథకంలో భాగంగా లబ్ధిదారులకు శనివారం జీరో కరెంటు బిల్లులు రాకపోవడంతో ప్రజలు మండల పరిషత్ కార్యాలయానికి క్యూ కట్టారు. మండల కేంద్రం రామారెడ్డిలోని చాలామందికి మామూలుగానే బిల్లు రావడంతో మండల పరిషత్ కార్యాలయానికి పరుగులు తీశారు. ఎప్పటిలాగే కరెంటు బిల్లులు వస్తే మరోసారి ఆన్లైన్ చేసుకోవాలని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు. కాగా సోమవారం లేదా మంగళవారం నుంచి జీరో బిల్లులు రాని అర్హులైన లబ్ధిదారులు తాలూకా ఆన్‌లైన్ ప్రక్రియను ప్రారంభించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తుంది. జీరో బిల్లు రానీ లబ్ధిదారుల ఆన్లైన్ తాలూకా విధివిధానాలు ఎంపీడీవో కార్యాలయంలో కూడా అందుబాటులో లేనట్లుగా సమాచారం. జీరో బిల్ రాకపోవడంతో చాలామంది ఆందోళన చెందుతున్నారు. అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని 200 యూనిట్ల ఫ్రీ కరెంటు అర్హులందరికీ వర్తిస్తుందని ప్రజాప్రతినిధులు, అధికారులు భరోసా కల్పిస్తున్నారు.

పోలియోను సంపూర్ణంగా నిర్మూలిద్దాం



పోలియోపై అవగాహన కార్యక్రమలో మాట్లాడుతున్న రోటరీ అధ్యక్షుడు సత్యం

కామారెడ్డి అర్బన్ : ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ద్వారా సంబంధిత అంగవైకల్యం నుంచి రక్షణ పొందవచ్చనే విషయం విద్యార్థులు తమ ఇళ్లల్లో తల్లిదండ్రులకు చెప్పాలని రోటరీ అధ్యక్షుడు పి సత్యం అన్నారు. శనివారం రోటరీ ఆధ్వర్యంలో వాసవీ హైస్కూల్‌లో పోలియో చుక్కలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పి.రాజనర్సింహా రెడ్డి, కోశాధికారి సుధాకర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామారెడ్డిలో..

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : 5 ఏళ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియోను సంపూర్ణంగా నిర్మూలిద్దామని రామారెడ్డి వైద్యాధికారి డాక్టర్ సురేష్ పేర్కొన్నారు. శనివారం రామారెడ్డిలో డాక్టర్ సురేష్ మాట్లాడుతూ రామారెడ్డి మండల కేంద్రం పరిధిలో 18 పోలియో బూత్ లు, ఒక్కటి ట్రాన్సిట్ బూత్, ఒక మొబైల్ టీమ్, 72 మంది టీమ్ సభ్యులు, 8 హై రిస్క్ ఏరియాలున్నట్లు తెలిపారు.

మద్నూర్(జుక్కల్) : ఆదివారం మద్నూర్, డోంగ్లీ మండలాల్లో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైద్యురాలు శ్రీలేఖ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలు 6,820, 11 సబ్ సెంటర్లు, 164 మంది సిబ్బంది, 4 రూట్లు, 41 బుత్‌లు ఉన్నాయన్నారు. మొదటి రోజున మిస్సయిన వారికి రెండో రోజు నుంచి ఇంటింటికీ తిరిగి మందు వేస్తామన్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి) : ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో నివారణ మందు వేయించాలని లింగంపేట పీహెచ్‌సీ వైద్యురాలు హిమబిందు సూచించారు. శనివారం పీహెచ్‌సీలో మాట్లాడారు. మండల పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 35 పోలియో బూత్‌లు, అల్లూరమ్మ ఆలయం వద్ద,మొబైల్ టీమ్ ఏర్పాటు చేశామన్నారు.

ఎల్లారెడ్డిరూరల్ (ఎల్లారెడ్డి): ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలను వేయించాలని మత్తమాల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో, ఆస్పత్రులలో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ఏర్పాట్లు



మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుమలత

నిజాంసాగర్(జుక్కల్) : వేసవి ఎండలు మండుతుండటంతో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుమలత అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో తాగునీటి ఎద్దడిపై సమీక్ష, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా ప్రతీ గ్రామానికి, గిరిజన తండాలకు రక్షిత నీరు సరఫరా అవుతుందన్నారు. భగీరథ నీళ్లకు ఇబ్బందులు తలెత్తిన సమయంలో మల్లూర్ తండా, మల్లూర్, తెల్గాపూర్, చిన్న ఆరే పల్లి గ్రామాల్లో నీటి ఎద్దడి ఉండవచ్చాన్నారు. ఆయా గ్రామాల్లో త్రాగు నీటి సమస్య నివారణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 11 గ్రామాల్లోని రక్షిత నీటి ట్యాంకులకు బోరుబావుల ద్వారా నీటి సరఫరాకు పైపులైన్ కనెక్షన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో గంగాధర్, ఎంపీవో అబ్బాగౌడ్, ఈజీఎస్ ఏపీఎం శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

బోరుబావికి మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..



బోరుబావికి మరమ్మతులు చేస్తున్న జీపీ సిబ్బంది

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రంలోని పాపనేశ్వర ఆలయం సమీపంలో ఉన్న జీపీ బోరుబావి గత వారం రోజుల క్రితం పాడుకావడం..మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో గురువారం 'సాక్షి'లో కథనం ప్రచురితం కాగా జీపీ సిబ్బంది స్పందించారు. పంచాయతీ అధికారులు స్పందించి సిబ్బందితో బోరుబావి మరమ్మతు పనులు చేసి, తాగునీటి సమస్యను పరిష్కరించారు. అలాగే మిషన్ భగీరథ నీరుకూడా వస్తుండడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలియజేశారు.

అర్హులందరికీ 'గృహజ్యోతి' అందాలి

- ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి
- జిల్లా కేంద్రంలో గృహజ్యోతి పథకం ప్రారంభం



జీరో విద్యుత్ బిల్లును అందిస్తున్న ఎమ్మెల్యే కేవీఆర్

కామారెడ్డి టౌన్ : అర్హులకు అందరికీ గృహజ్యోతి పథకం లబ్ధి చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలో 42 వ వార్డు బతుకమ్మకుంటలో గృహజ్యోతి, 200 యూనిట్ల విద్యుత్ ఉచిత పథకాన్ని ఆయన ప్రారంభించారు. వినియోగదారులకు జీరో బిల్లును అందజేశారు. ఈ పథకం అమలుకు రేషన్‌కార్డు నిబంధన వల్ల కొంత మంది అర్హులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఎలాంటి షరుతులు లేకుండా అర్హులకు పథకాలను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ రమేశ్‌బాబు, అధికారులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అట్టముక్కలతో అయోధ్య రామాలయం



రాజంపేట : మండల కేంద్రానికి చెందిన వడ్ల నాగభూషణం తన సృజనాత్మకత కళలతో పలువురి మన్ననలు పొందుతున్నాడు. వృత్తి రీత్యా కార్పెంటర్ పనిచేస్తూ తీరిక వేళల్లో సూక్ష్మ కళలతో ఆకట్టుకుంటున్నాడు. ఇటీవల సుద్దముక్కపై ఛత్రపతి శివాజీ రూపాన్ని చెక్కి తన ప్రతిభను చాటాడు. ప్రస్తుతం అట్టముక్కలతో రెండు రోజులు కష్టపడి అయోధ్య రామమందిరాన్ని తయారు చేశాడు.

నేడు కళాభారతిలో ప్రదర్శనలు



కామారెడ్డి అర్బన్ : మహా శివరాత్రి సందర్భంగా కామారెడ్డి కళాభారతి ఆడిటోరియంలో ఈనెల 3న ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు సనాతన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నిర్విరామ కళాప్రదర్శనలు ఇవ్వనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు మాలోత్ నవీన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావాల్సిందిగా స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, కలెక్టర్ జితేష్ పాటిల్‌ను ఆహ్వానించినట్లు నవీన్‌కుమార్ అన్నారు. నిరంతర కళప్రదర్శనలో 300 మంది కళాకారులు పాల్గొంటారని, ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులుంటాయని పట్టణ ప్రజలు, కళాభిమానులు విజయవంతం చేయాలని కోరారు.

ప్రజావాణి ఫిర్యాదుపై విచారణ



విచారణ చేస్తున్న డీఎల్‌పీవో సురేందర్

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని గోపాల్‌పేటకు చెందిన బోయిని రాజశేఖర్ ఇటీవల ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుపై శనివారం ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గోపాల్‌పేట జీపీలో ఫిర్యాదుకు సంబంధించిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు. ఫిర్యాదుదారుడు రాజశేఖర్‌తో మాట్లాడారు. గ్రామంలో కట్టని ఇల్లు కూలిపోయాయనే కారణంతో జీపీ అధికారులు ఓనర్‌షిప్ సర్టిఫికెట్లు ఇస్తున్నారని రాజశేఖర్ డీఎల్‌పీవోతో పేర్కొన్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి భూమేశ్వర్ నుండి డీఎల్‌పీవో వివరణ తీసుకున్నారు. విచారణకు సంబంధించి ఎల్లారెడ్డి సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించాల్సి ఉందని, విచారణ అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు డీఎల్‌పీవో తెలిపారు. విచారణ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట ఎంపీవో శ్రీనివాస్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవ చేసేందుకే కాంగ్రెస్‌లోకి..



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నస్రుల్లాబాద్(బాన్సువాడ) :నిర్బంధ పాలన వీడి ప్రజాసేవ చేసేందుకు కాంగ్రెస్‌లోకి వెళ్తున్నామని పీఏసీఎస్ చైర్మన్ దివిటి శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ కిషోర్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చిందని 500 మందితో కలిసి ఈనెల 5న నస్రుల్లాబాద్ నుండి బాన్సువాడ వరకు భారీ ర్యాలీగా మాజీ మంత్రి, జహీరాబాద్ పార్లమెంటు ఇన్‌చార్జి సుదర్శన్ రెడ్డి, బాన్సువాడ నియోజక వర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరుతామన్నారు. అందుకే బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నామన్నారు. వీరికి మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇక్బాల్, నాయకులు బుద్దె గంగారాం సన్మానించి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీటీసీ కుమ్మరి నారాయణ, తాజా మాజీ సర్పంచ్ చంటి, బద్యానాయక్, మండల కోఆప్షన్ మెంబర్ వాజిద్, మాజీ జెడ్పీటీసీ కిషోర్ యాదవ్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



బాన్సువాడ రూరల్ : పదేళ్ల పాటు టీఆర్ఎస్ పార్టీ లో కొనసాగిన మండలంలోని కొయ్యగుట్ట కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరిగి శనివారం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సమక్షంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ జెడ్పీటీసీ నార్లరత్నకుమార్ ఆధ్వర్యంలో సొంత గూటికి చేరుకున్న నాయకులు కొండ నగేష్, దయాల్ శ్రీనివాస్, గాజుల రాజేశ్వర్ లకు పార్టీలోకి ఆహ్వానించారు.

మండల సమస్యలు పరిష్కరించాలి



రాజంపేట : రాజంపేట మండలం ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కాంగ్రెస్ నాయకులు ఎర్ర ప్రణీత్‌రెడ్డి, మండల అధ్యక్షులు సల్మాన్ కలిసి ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లారు.

ఆధ్యాత్మికం

వైద్యనాథేశ్వరాలయంలో విశేష పూజలు

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్ వెనుకగల లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ రోడ్డులో శ్రీజయదుర్గా సమేత వైద్యనాథేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వేదపండితులు గంగవరం అంజనేయ శర్మ తెలిపారు. శంఖంతో లింగాభిషేకం చేయడం ఇక్కడి ప్రత్యేకత అన్నారు.

నేడు సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బోషి ప్రకాశ్ తెలిపారు. ఈ సందర్భంగా పల్లకీసేవ, భజన వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

వేంకటేశ్వరాలయంలో..



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తాడ్వాయి మండల కేంద్రంలోని శభరిమాత ఆశ్రమంలో శ్రీ వెంకటేశ్వరాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు,శివ స్వాములు, భక్తులు సిద్ధిరాములు, గంగారాం తదితరులున్నారు.

నేడు భిక్కనూరులో ఆర్ఎస్ఎస్ శాఖ ప్రారంభం

భిక్కనూరు : మండల కేంద్రంలోని శ్రీసరస్వతి శిశు మందిరంలో ఆర్ఎస్ఎస్ శాఖను ఈనెల 3వ తేదీన ఆదివారం ప్రారంభిస్తున్నట్లు రామదండు ప్రతినిధులు శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి అసక్తి గల వారందరూ హాజరవ్వాలని కోరారు. అలాగే ప్రతి ఆదివారం ఆర్ఎస్ఎస్ శాఖ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు సరస్వతి శిశుమందిర్‌లో రామదండు ప్రతినిధులను సంప్రదించాలన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



దోమకొండ : మండలంలోని పాతబస్టాండ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రయ్య గారి అనంతరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, రామస్వామి గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం తదితరులున్నారు.

దుర్కిలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని దుర్కి, కామిశెట్టి పల్లి గ్రామాల్లో ఎస్ఆర్ఎన్‌కే విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరం కొనసాగుతుంది. దుర్కి గ్రామ శివారులోని సోమలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిడివో లీలావతి, పరిశీలించి వలంటీర్ల సేవలను కొనియాడారు. ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీదేవి, పద్మ, రేఖ, అనిత, సీనియర్ అధ్యాపకులు వెంకట్రావు, శ్రీనివాస్, కృష్ణ, మనోహన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సెల్‌ఫోన్ అప్పగించిన దంపతులకు సన్మానం



కామారెడ్డి క్రైం : పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద రోడ్డుపై దొరికిన సెల్‌ఫోన్‌ను తీసుకొచ్చి పట్టణ పోలీస్ స్టేషన్‌లో అప్పగించిన పత్రి రాజు, అతని భార్య అమృతను ఎస్‌హెచ్‌వో చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. పట్టణానికి చెందిన వారిద్దరినీ శనివారం శాలువాతో సత్కరించారు. అనంతరం ఫోన్ ఎవరిదో గుర్తించి సంబంధిత వ్యక్తికి అప్పగించారు.

విద్యార్థులకు ప్యాడ్ల అందజేత

బీబీపేట : మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 45 విద్యార్థులకు శనివారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్వర్యంలో జిల్లా వైస్ చైర్మెన్ నాగరాజ్‌గౌడ్ చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ మండల చైర్మెన్ నాగేశ్వర్, వైస్ చైర్మెన్ స్వామి, ఎస్సై ప్రభాకర్, ప్రిన్సిపల్ మంగ, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని తిర్మన్‌పల్లిలో శనివారం సీసీ రోడ్డు పనులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీరోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ. 10లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావేటి సాయిలు, రమేశ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, భైరవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యలయంలో శనివారం తహసీల్దార్ దశరథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో మొత్తం 32 మందికి చెక్కులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్, పండరి, గోపాల్, ఓంకార్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లో సరోజిని నాయుడు వర్ధంతి



బాన్సువాడ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం సరోజిని నాయుడు వర్ధంతిని నిర్వహించారు. సరోజినాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రేపటి రోజున సరోజిని నాయుడు బాటలోనే నడవాలని సూచించారు. ఉపాధ్యాయుడు దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.